



"ఏమిటే నీ వంటున్నది ఒంటిమీద తెలివుండే మాట్లాడుతున్నావా. నీ కింత ధైర్యం ఎక్కడనుంచి వచ్చిందే. తల్లీ తండ్రీ చచ్చేరనుకున్నావా. మాతో మాటవరుసకైనా చెప్పడం మానేసేవు. అవునులే ఎందుకు చెపుతావు. నీ కాళ్ళమీద నీవునిలబడగలిగే ఆర్థిక స్తోమత నీకుంది. అదేనే నీ అహం. అదేనే నిన్నింత పనికి పురికొల్పింది" ఆవేశంతో వూగిపోతున్నాడు రామయ్య. కూతురు చేసిన పనికి అతనికి పట్టలేని కోపం వచ్చేసింది. కళ్ళు నిప్పులు చెరిగేస్తున్నాయి. ముఖమంతా కోపావేశంతో భీకరంగా తయారయింది. మనసులో కారు మేఘాలు కమ్ముకున్నాయి. కూతురుచేసినపనికి అతని గుండె బాధతో విలవిలలాడి పోతోంది. పైకి కోపం, లోన బాధ ఒక్కుమ్మడిగా అతన్ని దహించేస్తున్నాయి.

కూతురికి ఓ మంచి అబ్బాయిని చూసి చేయాలని, ఆమె కాపురం పచ్చగా వుంటే చూడాలన్న కోరిక ఏ తండ్రికుండదు. కాని మురళి వివాహితుడు. ఏవో కారణాలవల్ల భార్య. అతను విడిపోయేరని తెలుసు రామయ్యకు. అందుకే మురళి అంటే అతని కిష్టంలేదు. ఎందుకో అతని క్యారెక్టర్ మీద కూడా బొత్తిగా నమ్మకంలేదు రామయ్యకు. రామయ్య కోరుకున్నంతలో కనీసంచదువులోగాని, హోదాలోగాని, జీతంలోగాని అన్ని విషయాలలో తన కూతురు రజనీ దగ్గర తీసికట్టే అతను. అతనిలో ఏమి చూసి చేసుకుందో అర్థంకాకుండా వుంది. వెర్రిగా తల పీక్కున్నాడు. చిరాగ్గా ముఖమంతా చేతితో రాసుకున్నాడు తల పట్టుకుని నిస్త్రాణగా కుర్చీలో వాలిపోయేడు.

"నాన్నా.... నేను....అతనూ .."

కోపంతో ముఖమంతా కందగడ్డలా చేసుకుంటూ అక్కడికి తల్లి రావడంతో నోటంట మాట పెగలేదు రజనీకి.

'చాల్లే నీ ఎక్స్‌ప్లనేషన్. పో బయటికి. ఇకపై నా గుమ్మం తొక్కకు" కూతురివైపు చూడ్డానికి అసహ్యమేసి తల పట్టుకునే కూలబడిపోయేడు... 

రజనీ తండ్రి మాటను పట్టించుకోకుండా తల్లివైపు తిరిగి "అమ్మా. అతనూ నేనూ ప్రేమించుకున్నాం. పెళ్ళి చేసుకోవాలని నిశ్చయించుకున్నాం. వాళ్ళ వాళ్ళు ఈ పెళ్ళికి అంగీకరించేరు. మీ రెలాగూ ఈ పెళ్ళికి అంగీకరించరని నాకుతెలుసు. అందుకే గుళ్ళో పెళ్ళి చేసుకున్నాం" ఎలాగో ధైర్యం కూడదీసుకుని తల్లి రెండు చేతులూ పట్టుకుని కన్నీళ్ళు కారుస్తూ అంది రజని.

"ఏడవలేకపోయేవ్. తగుదునమ్మా అంటూ చెప్పడానికి వచ్చేవా. ఏమి చూసుకునే అతన్ని చేసుకున్నావు. అతన్ని చేసుకోవడమంటే ఏమిటో తెలుసా. కష్టాలు కోరి కొని తెచ్చుకున్నట్టే. ఊబిలో కూరుకుపోతావని తెలిసే ఎందుకు చేసుకున్నావు. నీ కీ మధ్య మేమంటే లక్ష్యం లేకుండా పోయింది. వాడి మాయ మాటలు నీ బుర్రకు బాగా ఎక్కేసినట్టున్నాయి. ఆలోచించే చేసుకున్నావా ఈ పెళ్ళి" కూతురు చేతులు విసిరికొట్టి కన్నీటి పొరలలో నుంచి తీక్షణంగా కూతురువంక చూసింది మీనాక్షమ్మ.

ఆ చూపులో కరకుదనం వుంది. కోపం వుంది. ఆవేశం వుంది. భీకరం వుంది. నీ పాపేవో నీవు పడు అన్నట్టున్నాయి ఆ చూపులు.

తల్లీ, తండ్రి తననెంతో అపురూపంగా పెంచేరు. కష్టమంటే ఎలా వుంటుందో అని కూడా తెలియకుండా పెరిగింది. తన కున్నంతలో చదువు చెప్పించేడు తండ్రి తన అదృష్టంకొద్దీ మంచిపొజిషన్‌లోవున్న వుద్యోగమే దొరికింది. బాధంటే ఏమిటో తెలియనీయకుండా పెంచేరు తల్లిదండ్రులు

ఎప్పుడూ తనమీద కోపగించుకోని, కసురుకోని తల్లీ తండ్రి యిప్పుడు అకస్మాత్తుగా రౌద్రరూపం ధరిస్తే తనకే భయమేసింది. కంగారు పుట్టింది. అయినా ఎలాగో అతికష్టం మీద నిగ్రహించుకుని ధైర్యంగా నిలబడింది తను.

"ఎందుకు చేసేవే ఈ పాడు పని నాన్న నీకు ఆపాటి పెళ్ళి చేయరనేనా. ఎందుకు పుట్టిందే నీ కీ బుద్ధి" కూతురు కన్నీళ్ళకు మరింత రెచ్చిపోతూ కూతురు చెంప ఛెళ్ళుమనిపించింది తల్లి.

తల్లి కొట్టిన దెబ్బతో హతాశురాలై మరింత రెచ్చిపోయింది తను. ఆమె సహనం చచ్చిపోయింది. "నా యిష్టం, నా కిష్టమైంది. నా మనస్సుకు నచ్చేడు చేసుకున్నాను. అడగడానికి మీ రెవరు. ఆడపిల్లగా నాకిష్టమైన వాడిని పెళ్ళిచేసుకునే హక్కు నాకు లేదా! ఏదో కనిపించేరుకదా అని చెప్పడానికి వస్తే నా మనస్సింత గాయపరుస్తారా!" వచ్చే కన్నీటిని పైటచెంగుతో తుడుచుకుంటూ తమ్ముళ్ళవైపు చూసింది.

**అతడు వివాహితుడని తనకు తెలుసు మురళీయే చెప్పేడు. జరిగిన విషయాలన్ని తనతోచెప్పేడు భర్త సంపాదన పరుడు కాడని, వూరినిండా అప్పులు చేసేడని ఏవేవో కారణాలు చూపించి అతనితో పోట్లాట పెట్టుకుని విడాకుల కాగితం వ్రాసి యిచ్చేసింది తులసి.**



వాళ్ళు కోపంగా అక్కవైపొకసారి చూసి విసురుగా అక్కడనుంచి వెళ్ళిపోయేరు.

నీరజ యింకా ఏవేవో చెప్పాలనుకుంది. ఆమె నోరు తెరిచే లోపులే—

"ఇంకా అక్కడే నిలబడ్డావేం! కదులు. మరెప్పుడూ ఈ ఇంట్లో అడుగుపెట్టడానికి ప్రయత్నించకు" గర్జించేడు రామయ్య.

తల్లితండ్రివైపు ఒకసారి నిరసనగా చూసి వచ్చే కన్నీటిని రుమాలుతో అద్దుకుంటూ బయటకు వచ్చేసింది రజని.

ఇన్నాళ్ళు ప్రేమతో పెంచిన ఆ మాతృ హృదయం కన్నీళ్ళకు కరిగిపోతుందంటారే. కరగకుండా కరడుగట్టిందేం దారిలో అనుకుంది రజని.

మురళి తనకు సంవత్సరంక్రితమే పరిచయమయేడు. అందమైనవాడు. కొద్దో గొప్పో చదువుకున్నవాడే. నిరుద్యోగ సమస్య ధర్మమా అంటూ అతనికి తగిన ఉద్యోగమే రాలేదు. ఉద్యోగం దొరక్క కిరాణా కొట్లో పద్దులు వ్రాస్తూ కాలం నెట్టుకొస్తున్నాడు. అది అతని తప్పుకాదు. చదువుకున్నవారికి తగిన ఉద్యోగాలు కల్పించకపోవడం ప్రభుత్వం తప్పు. దానికతడు బాధ్యుడు కాదు. అతనికి ఉద్యోగం లేకపోతే నేం. తను సంపాదిస్తోంది. దానితో మా ఇద్దరి పొట్టలు నిండకపోవు. మంచి పొజిషన్‌లో వున్న అల్లుడు దొరకలేదని అమ్మ, నాన్న బాధ. నిజమే. వారికి ఆ కోరిక వుండటం సహజం. హోదాలో వున్న భర్తకోసం చూసుకుని తను మురళిని వదులుకోలేదు. మురళి మంచితనం, ఆప్యాయత తనను బాగా ఆకర్షించేయి. అతని బాగోగులు, మంచిచెడ్డలు చాలాకాలం అబ్జర్వ్ చేసింది తను. మురళి తన ప్రాణం. అతన్ని చూడందే తను వుండలేదు. మురళి కూడా

అంతే. మాటలమధ్యలో ఎప్పుడో తనను పెళ్ళి చేసుకోపోతే చస్తానన్నాడు నీవు లేనిదే నా జీవితం వ్యర్థం అన్నాడు. నీతో అదే నా లోకం అన్నాడు దానితో తను పెళ్ళిచేసుకోక తప్పలేదు. అదో విచిత్రమైన మనస్తత్వం అతనిది.

అతడు వివాహితుడని తనకు తెలుసు. మురళీయే చెప్పేడు. జరిగిన విషయాలన్నీ తనతో చెప్పేడు. భర్త సంపాదనాపరుడు కాడని, వూరినిండా అప్పులు చేసేడని ఏవేవో కారణాలు చూపించి అతనితో పోట్లాట పెట్టుకుని విడాకుల కాగితం వ్రాసి యిచ్చేసింది తులసి. ఆ ధైర్యం చూసుకుని తను, మురళీ పెళ్ళి చేసుకున్నారు. మా యిద్దరి సంసారం మూడు పువ్వులు ఆరు కాయలుగా ముచ్చటగా సాగిపోతోంది. మాకేం తక్కువ. మా కాళ్ళ మీద మేము నిలబడినపుడు ఎవరేమి చేయగలరు? అన్న ధైర్యం ఆమె గుండెనిండా పేరుకుపోయింది. ఆలోచిస్తూనే యిల్లు చేరుకుంది.

తను యింట్లో అడుగుపెట్టిన పది నిమిషాలకు మురళి స్వీట్ ప్యాకెట్‌తో ఇంటికొచ్చేడు. అతని ముఖం ఈ రోజు వికసించి వుంది.

దాని అర్థాన్ని యిట్టే గ్రహించేసిన రజనీ "మీ సేఠ్ జీతం పెంచేడా ఏమిటి?" అంది అతని చేతిలోని స్వీట్ ప్యాకెట్ అందుకుంటూ.

"ఎలా కనిపెట్టేవు" తనో కుర్చీలో కూలబడుతూ అన్నాడు

"కనిపెట్టడం సులభం. చేతిలో స్వీట్ ప్యాకెట్. ముఖంలో ఆ చిరునవ్వు"

"భలేదానివే: అదేంకాదు. నాకో చిన్న ఉద్యోగం వచ్చింది. ఈరోజే జాయినై పోయేను. జీతం రెండొందలు" ఎంతో హుషారుగా అంటూ ఓ స్వీట్ తీసి ఆమె నోటికందించేడు.

ఆ మాట వినడంతోనే ఆమె మనస్సు ఆనందంతో ఉప్పొంగిపోయింది. అతనికో స్వీటు అందిస్తూ, "అయితే ఈరోజు ఫస్ట్ షో కెళ్ళవలసిందే." అంటూ రెండు గ్లాసుల్లో కాఫీ పోసింది.

ఇద్దరూ చెరో గ్లాసు ఖాళీచేసేసి హడావిడిగా తయారై పిక్చర్‌కెళ్ళిపోయేరు. సినిమానుంచి వస్తూవస్తూ హోటల్లో భోజనం కానిచ్చేసేరు.

ఉన్నంతలోనే సంసారం చేస్తూ సినిమాలకు, షికార్లకు తెగ వెళ్ళేవారు. మాకు సాటి ఎవరూ గారు లేరు అన్నంతగా దాంపత్య జీవనం గడపసాగేరు. డబ్బు చాలకపోయినా వున్నంతలోనే వారి కోరికలు, ఆనందాలు తీర్చుకునేవారు.

ఎంతో ఆనందంగా, సాఫీగా సాగిపోతున్నాయి రోజులు.

ఓరోజు—

"సాయంత్రం ఆఫీసునుంచి రాగానే రడీగా వుండు. ఈరోజు మంచి పిక్చర్ రిలీజయింది. టికెట్లు రిజర్వ్ చేయించుకొస్తాను. వెళ్దాం" తను డ్యూటీకి వెళుతూ రజనీతోచెప్పి వెళ్ళేడు మురళీ.

ఓగంట పర్మిషన్ తీసుకుని రెండుబస్సులు మారి యింటికొచ్చిందిరజనీ. వస్తూనే టాయిలెట్టయిపోయి వీక్లీ తిరగేస్తూ అతనికోసం వెయిట్ చేస్తూ కూర్చుంది.



## గడ్డితినే

రెండో క్లాసులో పాఠం జరుగుతోంది

"గడ్డితినే జంతువు లేమిట్రా?" అడిగారు మాస్టారు

"ఆవు, గేదె, ఎద్దు, బుద్ధి సార్!" తక్కున చెప్పాడు సూరి.

—టి. రఘునందన్ (హనుమకొండ)

రాత్రి ఎనిమిదయినా అతను రాలేదు. అనుకున్న టైముకు అతను రానందుకు బాధపడినా "పనెక్కువవుండివుంటుంది. అందు కేరాలేదు" అని మనసును సమాధానపరుచుకుని వంట చేయడంలో లీనమైపోయింది రజనీ,

పది గంటలకు వచ్చేడు మురళీ.

అతను చాలా అలసిపోయినట్టు కనిపిస్తున్నాడు. ముఖమంతా విచార రేఖలు అలముకున్నాయి. అతను ఏదో బాధపడుతున్నట్టు ముఖం చెప్పకనే చెపుతోంది. ఎప్పుడూ హుషారుగా వుండే మురళీ చాలా డల్‌గా కనిపిస్తున్నాడు. ఆ ముఖంలో కళేలేదు. ఎప్పుడూ వస్తూనే వంటింట్లోదూరి రజనీని అల్లరిపెట్టే వాడు. అసలు వులుకూపలుకూ లేకుండా వస్తూనే కుర్చీలో కూలబడ్డాడీరోజు.

అతని వాలకంచూసి అదిరిపడింది రజనీ. దగ్గరగావెళ్ళి భుజంమీద చేయివేసి "ఏమిటండీ అలావున్నారు. ఒంట్లో బాగోలేదా" కంగారు పడుతూ అడిగింది.


"అబ్బే ఏమీలేదు. బాగానేవున్నాను. కాస్త తలనొప్పి అంతే" లేచి వెళ్ళి కాళ్ళు చేతులు కడుక్కుని మంచంమీద వాలేడు.

జ్వరం వచ్చినా డ్యూటీకి వెళ్ళే మురళీ ఆఫ్టరాల్ తలనొప్పికి యింత బాధపడుతున్నాడంటే నమ్మశక్యంకాకుండావుంది. అతనేదో బాధపడుతున్నారు. తనతోచెపితే బాధపడతానని చెప్పకుండా దాచేస్తున్నారు అని అనుమానమొచ్చి అప్పటికి వూరుకుని ఆతర్వాత అవకాశం చూసుకుని అతన్ని రెట్టించి అడిగింది.

అతను చెప్పక తప్పిందికాదు. ఈరోజు కాకపోతే ఏరోజైనా చెప్పవలసిందే, అన్న ధైర్యాన్ని కూడదీసుకుని—

"తులసి నా రూంకు వచ్చింది" అంటూ తను చెప్పబోయేది నాందీసూచకంగా మొదలు పెట్టేడు.

నాణ్యం —పండరినాథ్





ఖర్మ

అది గ్రామర్ క్లాస్–

"నేను మీకు చదువు చెబుతున్నాను. అనే వాక్యంలో నేను కర్త. మరి చదువు చెప్పడం అన్నది?" అడిగింది విమల టీచర్.

"మా ఖర్మ" అన్నాడు గోపాల్.

–వి. మల్లికార్జునరావు (తెనాలి)

"వచ్చిందా" రజని గుండెల్లో రాయిపడింది మరుక్షణం అనుమానపు బీజం మొలకెత్తింది.

"వచ్చి.... వచ్చి...." రెట్టించి అడిగింది.

"ఆమెకు అందగా నిలవమంది. తను గడిస్తున్నా భర్త నీడలేని ఆడదాన్ని సంఘం కుక్కకన్నా హీనంగా చూస్తుందన్న అర్థం వచ్చేలా మాట్లాడి తనకు భర్తగా నిలవమంది. ఇన్నాళ్లు తను ఏ ఆవేశాలకు పోలేదని. తప్పు దారి త్రొక్కలేదని తనతప్పు క్షమించమని కాళ్ళా వేళ్ళా పడింది. ఎంతో ప్రాధేయ పడింది". అంటూ చెప్పడం ఆపేసి కిటికీలో నుంచి రోడ్డువైపు చూసేడు.

ఎందుకో ఆ క్షణంలో ఆమెవైపు చూడలేక పోయేడు మురళి.

రజని నెత్తిమీద పిడుగుపడినట్టయింది. భయంతో నిలువెల్లా వణికిపోయింది. గుండెల్లో దడ ప్రారంభమైంది. కాళ్ల భూమిలోనికి క్రుంగి పోయినట్టయి యేదో విస్మృతిన ఆమెనావ రించింది.

అతికష్టంమీద నిగ్రహించుకుంటూ "మీరేమిటన్నారు" ఆతృతగా అడిగింది.

"ఆపరిస్థితిలో ఏమిచెప్పాలో అర్థంకాలేదు"

"మనం పెళ్ళిచేసుకున్నామని చెప్పలేదా"

"ఆది ఆమెకెప్పుడో తెలుసు"

"తెలిసే మళ్ళీ ఎందుకడుగుతున్నది" కళ్ల ధారలు కట్టేసేయి.

"ఎవరి భవిష్యత్ వారు చూసుకోవడం కోసం అడగడంలో తప్పులేదు రజనీ."

"అయితే నాకన్యాయంచేస్తారా మురళీ వెక్కిళ్ళమధ్య ఎలానో అంది.

"నో నో నీకెప్పుడూ అన్యాయం చెయ్యను"

"మరి ఆమెకు ఏమి చెప్పివచ్చేరు"

"ఆలోచించి చెపుతానన్నాను"

"ఇందులో ఆలోచించడానికేముంది. నీతో కాపురం చేయడం నాకిష్టంలేదని కుండ బద్దలు కొట్టినట్టు సమాధానం చెప్పిరాలేకపోయేరా. ఇన్నాళ్ళులేని ఆప్యాయత, అభిమానం ఇప్పుడు ఒక్కసారి వచ్చిపడ్డాయా".

"నీవే ఆమె పరిస్థితిలోవుంటే ఏమిచేస్తావు" ఎదురుప్రశ్న వేసేడు మురళి.

రజనికి ఏమి సమాధానం చెప్పాలో తోచ లేదు. దిక్కులుచూస్తూ వుండిపోయింది.

మరో పదిహేను రోజులు భారంగా గడచి పోయేయి.

ఈ పదిహేనురోజుల్లో మురళి నాలుగైదు సార్లు తులసి గదికి వెళ్ళివచ్చేడు. ఒక్కొక్క రోజు యింటికికూడా రావడం మానేసి తులసి దగ్గరే వుండిపోయేవాడు.

రజనికి ఈ విషయం తెలియదు. ఓరోజు అనుమానమొచ్చి మురళిని నిలదీసి అడిగింది.

"తులసి ఇంటికి వెళ్ళివస్తున్నాను. మీ ఇద్దరూ నా రెండు కళ్ళు. మరేం మాట్లాడకు. నామీద నీకేమాత్రం ప్రేమవున్నా దీనికి ఎడ్జస్ట్ అయిపో. ఇంతకన్నా నేనేమి చెప్పలేను" ఎంతో తేలిగ్గా జంకూ గొంకూ లేకుండా అనేసేడు.

రజని ఆ మాటలకు కొద్దిక్షణాలు దిక్క చచ్చిపోయింది. తననెవరో అధఃపాతాళానికి తోసేసినట్టు బాధపడింది. తను అనుకున్న దేమిటి? జరిగిందేమిటి. రెండు చేతులతో ముఖాన్ని కప్పుకుని బావురుమని ఏడ్చేసింది. ఆతర్వాత మళ్ళీ అనుకుంది. ఈ పరిస్థితుల్లో తను ధైర్యంగా నిలబడాలిగాని పిరికిదానిలా ఏడిస్తే ప్రయోజనమేమిటి? మురళి విచిత్రమైన మనిషి. అతని మనస్తత్వం ఎప్పుడెలా మారు తుందో చెప్పలేం. నిందామునిగింది తను. చలని భయపడితే ఎలా? తులసి యిప్పుడు మంచి పొజిషన్లైన ఉద్యోగంలో వుంది. అందుకని అతను అటు మొగ్గుతున్నాడా? లేక ఆమె జాలి కన్నీరుచూసి కరగిపోతున్నాడా? తన అవసరాలు, కోర్కెలు తీర్చుకోవడం కోసం తనను పెళ్ళిచేసుకుని నాటకమాడు తున్నాడా? అనుమానపు ఆలోచనలు ఆమె మెదడును దొలిచేస్తున్నాయి.

నిర్భాగ్యురాలుతను. మురళీ కోసం కన్న వారికి దూరమైంది. అతనే సర్వస్వం అనుకొని అతని మాటలు గ్రుడ్డిగా నమ్మి అతన్ని పెళ్ళి చేసుకున్నందుకు ప్రతిఫల మిదేనా? ఏమిటో ఈతని మనస్తత్వం. అతనితో యిన్నాళ్ళ సావాసం వున్నా తను కనిపెట్టలేక పోయింది. ఇప్పుడు మురళీ తనకు పేరుకుమాత్రమే భర్త. తులసికి అసలు భర్త. విధి ఎంత విచిత్ర మైంది. అనుకోగానే అంత బాధలోనూ ఎం దుకో నవ్వొచ్చింది రజనికి.

భర్తను వదిలేసిన స్త్రీని సంఘం గౌర వించదు. ఏయే పరిస్థితుల వలన అలా వది లేయ వలసి వచ్చిందో సంఘం ఆలోచించదు. అది దాని కనవసరం. భర్త ఎటువంటివాడైనా పేరుకు మాత్రమైనా స్త్రీకి భర్త వుండి తీరాలి. లేకపోతే స్త్రీ సంఘంలో తలెత్తుకు తిరగలేదు. బ్రతకడం కష్టం. మురళీ నాకు భర్త అన్న మాటతోనే తను బ్రతకాలి. తన లాంటి నిర్భాగ్యులకు అదొక్కటే ఆశాదీపం ✱